రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

తేదీ: జనవరి 11, 2014

# మతం ప్రాతిపదికపై వివక్ష ఎందుకు

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

మన రాజ్యాంగ గ్రంధ కర్తలు రాజ్య విధానాలకు సిద్ధాంత ఆధారాలను (డైరెక్టివ్ ప్రిన్సిప్లెస్ అఫ్ స్టేట్ పాలసీ) రాజ్యాంగంలోని నాలుగవ భాగంలో పొందుపరిచారు. రాజ్యాంగం యొక్క ఆర్టికల్ 44 ఇలా చెప్పింది, "భారత దేశంలోని అన్నీ ప్రాంతాలలో నివసించే అందరు పౌరులకు సమానమైన పౌర స్మృతిని కల్పించేందుకు ప్రభుత్వం కృషిచేయాలి." సమానమైన పౌర స్మృతి అనేది పౌరుల హక్కులను గురించేగాని, మతపరమైన పూజల ప్రక్రియలను గురించి ప్రస్తావించదు. కానీ, కొందరు సమానమైన పౌర స్మృతి వారి మతపరమైన హక్కులలో జోక్యం చేసుకొంటున్నదని తప్పుగా భావిస్తున్నారు. మన చట్టాలను తయారుచేసిన వారు పౌర హక్కుల విషయంలో ప్రత్యేకమైన వ్యక్తిగత చట్టాలను అనుమతించినప్పటికీ, నేర శిక్షా స్మృతిలో ఎవరికీ ఎటువంటి వేసలుబాటూ ఇవ్వలేదు. ఒక నేరస్తుడు అతని పుట్టుకకు సంబంధించిన చిహ్నాలు ఎవయినప్పటికీ తను నేరస్తుడుగానే గుర్తింపబడుతాడు. అతని మతమును బట్టి అతను నేరస్తుడా లేక నిరపరాధా అని నిర్ణయించరు.

కేంద్ర హోం శాఖా మంత్రి శ్రీ సుశీల్ కుమార్ షిండే, అల్పసంఖ్యాక వర్గాల వారిపై ఉన్న ఉగ్రవాద కేసులను పునరాలోచించమని ముఖ్య మంత్రులకు వ్రాస్తున్నట్టు ప్రకటించారు. దీనిని ప్రకటించేప్పుడు ఆయన ఆలోచనలో మతపరమైన అల్పసంఖ్యాకులు అనేదేగానీ, భాషాపరమైన అల్పసంఖ్యాకులు లేరు అనేది కనబడుతూనే ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వాలు పౌరుల్లో ఒక వర్గానికి చెందిన వారిపై ఉన్న కేసులను పరిశీలించేందుకు పునరాలోచన కమిటీలను నియమించాలని ఆయన అన్నారేగాని, అది ఉగ్రవాద కేసులు ఉన్న వారికందరికీ వర్తించదు. హోం శాఖా మంత్రి తీసుకొంటున్న ఈ చర్య ఉచితమా కాదా, చట్టబద్ధమా కాదా అన్న విషయంపై మౌళిక ప్రశ్నలను రేకెత్తిస్తున్నాయి.

ఈ చర్య స్పష్టంగా రాజకీయ చర్య. భారత దేశంలో ఉగ్రవాద చార్జి షీట్లను చాలా మందిపై మోపారు. ఈ చట్టాలను కొన్ని ఉగ్రవాద ఇస్లాం బృందాలపై కూడా మోపారు. గత కొన్ని సంవత్సరాలుగా అల్పసంఖ్యాకులపై కూడా చాలా ఆరోపణలను చాలా కేసుల్లో మోపడం జరిగింది. దేశంలో చాలా చోట్ల మావోఇస్టులను ఉగ్రవాద నేరాల క్రింద కేసులు పెట్టడం జరిగింది. ఈశాన్య రాష్ట్రాల్లోనూ, జమ్మూ-కాశ్మీరుల్లో కొందరిపై ఉగ్రవాద వ్యతిరేక చట్టంను మోపడం జరిగింది. 2004కు ముందు పోటా చట్టం క్రింద పెట్టిన కేసులు కొన్ని ఉన్నాయి. ఆ తరువాత పెట్టిన కేసుల్లో ఎక్కువ భాగం చట్ట వ్యతిరేక చర్యలు (నిరోధక) చట్టం క్రింద పెట్టడం జరిగింది. ఎన్నికలకు ముందు కొందరు ఆరోపితులపై కేసులను పునరాలోచించాలనడం, సమానముగా ఆపాదించాల్సిన శిక్షా స్మృతిని ఓటు బ్యాంకు రాజకీయాలతో ముడిపెట్టేందుకు ఉద్దేశించినది మాత్రమే.

ఇటువంటి చర్య స్పష్టంగా రాజ్యాంగానికి వ్యతిరేకమే. ఆర్టికల్ 14 అందరు పౌరులకూ సమానత్వాన్ని కల్పిస్తున్నది. అర్థమయ్యే విధంగా, విలక్షణమైన కొలమానం ప్రకారం హేతుబద్ధమైన వర్గీకరణ చేసే అవకాశం ఉన్నది. ఒక మతంలో పుట్టడం వలన లేక మతాన్ని నమ్మేవారిపై ఉన్న ఉగ్రవాద కేసులను పునరాలోచించడం స్పస్తంగా రాజ్యాంగ విరుద్ధం. ఒక నేరం, ఆ నేరస్తుడు ఒక మతాన్ని అవలంభిస్తున్నందున, అది నేరం కాకుండా పోదు. ఒక మతానికి సంబంధించిన వారి కేసులను పునరాలోచించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ రాష్ట్రాలను కోరుతున్నది. దైవభక్తి లేనివారు, ఏ మతానికీ చెందని వారు, హిందువులు ఇటువంటి పథకంనుండి కావాలని దూరంగా ఉంచారు. ఇది పరస్పర విరుద్ధంగా కూడా ఉన్నది. హిందూ మతాన్ని నమ్మేవారు జమ్మూ-కాశ్మీరులోను, కొన్ని ఈశాన్య రాష్ట్రాలలోను అల్పసంఖ్యాకులు. ఈ రాష్ట్రాలలో వారికి అటువంటి వెసలుబాటు దొరకుతుందా, లేక ఈ రాష్ట్రాలలోని అల్పసంఖ్యాకులను దేశం పరిధిలో అల్పసంఖ్యాకులుగా పరిగణించి వారి కేసులను కూడా పునరాలోచిస్తారా? ఇప్పుడు ఒకే రకమైన కేసులో (మవోఇస్టుల కేసు అనుకోండి) ఒక నిందితుడు ఒక మతానికి చెందినవాడు అయిఉంది, మరో నిందితుడు మరో వర్గానికి చెందిన వాడు అయితే వారి విషయంలో ఎలా వ్యవహరిస్తారు? అలా కేంద్ర హోం మంత్రి అనుసరించాలనే వర్గీకరణ రాజ్యాంగంలో హామీ ఇచ్చిన సమానత్వానికి వ్యతిరేకం, ఎందుకంటే అది హేతుకంగానీ, స్పస్తమైనదిగాగానీ కాదుగనుక, దానిలో ఎటువంటి సందేహమూ లేదు.

కోర్టులో విచారణను వెనక్కి తీసుకొనే అధికారాన్ని శిక్షా స్మృతి లోని సెక్షన్ 321 కట్టుదిట్టం చేసింది. పబ్లిక్ ప్రోసెక్యుటర్ మాత్రమే ఆయన హేతుకంగా తన విచక్షణను ఉపయోగించి ఆ తరువాత ఆ కేసును వెనుదీసుకోనేందుకు కోర్టులో పెటిషనును దాఖలు చేయవచ్చు. దానిని అనుమతించడానికి న్యాయమూర్తి గారు కూడా తన విచక్షణను ఉపయోగించాలి. నేరారోపణ చట్టం క్రింద చార్జి షీటు దాఖలు అయిన కేసులను వేనుతీసుకోనేందుకు పునరాలోచన కమిటీలకు తావు లేదు. ఎక్కడైతే పునరాలోచన కమిటీల అవసరాన్ని చట్ట సభలు గుర్తించాయో అక్కడ అటువంటి కమిటీలకు అవకాశం కల్పించారు. అంటే పబ్లిక్ ప్రాసెక్యుటర్, న్యాయమూర్తుల విచక్షణను ప్రక్కనపెట్టి, చట్టానికి మించిన పునరాలోచన కమిటీని నియమించడం అనేది ఇప్పటివరకు చట్టపరిదిలో లేనిది. అది నేర శిక్షా స్మృతిలోని అంశాలను స్పష్టంగా ఉల్లంఘించడమే అవుతుంది.

కేంద్ర హోం మంత్రి గారు రాష్ట్రాలకు ఇవ్వదలచిన ఆదేశం, నేరస్తులను మత ప్రాతిపదికపై వివక్షకు పాల్పడుతున్నది, తద్వారా అది సరైన విధానం కాదు. ఇది రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వానికి వ్యతిరేకం. ఇది నేర శిక్షా స్మృతి యెక్క మౌళిక సిద్ధాంతాలను, అంశాలను ఉలంఘిస్తున్నది. రాష్ట్రాలు హోం మంత్రిగారి ఇటువంటి రాజ్యాంగ విరుద్ధమైన ఆదేశాలను అమలు చేయాల్సిన అవసరం ఏమాత్రం లేదు.

✵✵✵✵✵